క్లుప్తంగా

పరీక్ష కేంద్రంలో ఫ్యాన్లు, స్విచ్ బోర్డుల ఏర్పాటు



అల్లాదుర్గం పరీక్ష కేంద్రంలో స్విచ్ బోర్డులు ఏర్పాటు చేస్తున్న దృశ్యం

సాక్షి ఎఫెక్ట్..

అల్లాదుర్గం(మెదక్): కలెక్టర్ ఆదేశాలు బేఖాతర్ అనే శీర్షికతో బుధవారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. అల్లాదుర్గం పదో తరగతి పరీక్ష కేంద్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై సాక్షి వెలుగులోకి తెచ్చింది. నీటి సమస్య, కరెంట్, ఫ్యాన్లు తిరగక పోవడంతో సమస్యను అధికారుల దృష్టికి తెవడంతో స్పందించిన పాఠశాల హెచ్ఎం ధనుంజయ్య బుధవారం పాఠశాలకు చేరుకొని పరీక్షా కేంద్రంలోని తరగది గదుల్లో ఫ్యాన్లు బాగు చేయించారు. కరెంట్ స్విచ్ బోర్డులు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ధనుంజయ్య మాట్లాడుతూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు చెప్పారు.

నిత్యావసర సరుకులు అందజేత



సరుకులు అందిస్తున్న దృశ్యం

రేగోడ్(మెదక్): మండలంలోని మర్పల్లి గ్రామానికి చెందిన హంజాత్ కొద్ది రోజులుగా కిడ్నీ సమస్యతో పాటు ఆర్థిక పరిస్థితి కూడా బాగా లేక ఇబ్బందులు పడుతున్నాడు. దీంతో హంజాత్‌ను ఆదుకునేందుకు స్థానికులు ముందుకొచ్చారు. బుధవారం గ్రామానికి చెందిన గున్న దత్తు రాజు, గున్న వెంకటేశం, పట్లోళ్ల అంజిరెడ్డి, చాకలి రాములు, భోగి విజయ్ కుమార్, దానం శ్రీకాంత్‌రెడ్డి కలిసి హంజాత్‌కు నిత్యావసర సరుకులు అందజేశారు. ప్రభుత్వం కూడా స్పందించి తగిన సాయం అందించాలని గ్రామస్తులు కోరారు.

'గుడిసెలు లేని తండాలుగా తీర్చిదిద్దుతా'



గిరిజనులతో మాట్లాడుతున్న చెరుకు శ్రీనివాస్‌రెడ్డి

చేగుంట(తూప్రాన్): కాంగ్రెస్ అధికారంలోకి వస్తే తండాల్లో గుడిసెలు లేకుండా పక్కా ఇళ్లను నిర్మించి ఇస్తానని దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆత్మగౌరవ యాత్రలో భాగంగా చేగుంట మండలంలోని గొల్లపల్లితో పాటు మిర్యాలీ తండాల్లో శ్రీనివాస్‌రెడ్డి గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గిరిజనుల సమస్యలను స్వయంగా తెలుసుకున్నారు. గిరిజనుల సమస్యలను పరిష్కరించి తండాలన్నింటిని అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమంలో శ్రీనివాస్, ఆగం, నవీన్, స్టాలిన్, నర్సింలు, మోహన్‌నాయక్, రాజు, శంకర్‌నాయక్, తాహిర్, కార్యకర్తలు పాల్గొన్నారు.


అవంచలో ఎన్ఎస్ఎస్ క్యాంప్



ఎన్ఎస్ఎస్‌లో విద్యార్థులు

నర్సాపూర్ రూరల్: మండలంలోని అవంచతో పాటు నర్సాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని హన్మంతాపూర్ గ్రామలో బుధవారం నర్సాపూర్ ఎల్లంకి డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహించారు. రోడ్లు శుభ్రం చేయడంతో పాటు మొక్కలు నాటారు. గ్రామస్తులకు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసర శుభ్రతపై అవగాహన కల్పించారు. కరస్పాండెంట్ అశోక్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు దస్తగిరి, శివలింగం, అవంచ సర్పంచ్ కరుణాకర్, ఎంపీటీసీ శోభ విజయ్, తదితరులు పాల్గొన్నారు.

హనుమాన్ శోభాయాత్ర



మెదక్ మున్సిపాలిటీ: విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో బుధవారం మెదక్ పట్టణంలో హనుమాన్ జయంతి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్సెస్ విభాగ్ కార్యవహ బోల నాగభూషణం, జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ, వీహెచ్‌పీ సంఘటన కార్యదర్శి మల్లేశం, పట్టణ అధ్యక్షుడు అరవింద్, విభాగ్ ప్రచార ప్రముఖ్ అప్పల సునీల్, రామచంద్రర్ మల్కాజి సత్యనారాయణ, కార్యక్రమంలో ప్రసాద్, వంశీ, బంటి, వేణు, రాజు, వంశీ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అభివృద్ధిని గమనించాలి

- బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రతిపక్షాల కుట్రను తిప్పి కొట్టాలి
- హవేళిఘనాపూర్ ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు



ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

మెదక్ రూరల్: సీఎం కేసీఆర్ పాలనలో ప్రజలు అభివృద్ధిని గమనించాలని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. బుధవారం హవేళిఘనాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ మల్లేశ్‌తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అరవై, డెబ్బై ఏళ్లు రాష్ట్రాన్ని పాలించిన గత ప్రభుత్వాలు సంక్షేమ పథకాల అమలులో ఎందుకు విఫలమయ్యారనే అంశాన్ని ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు చేయని సంక్షేమాభివృద్ధి పనులను కేవలం తొమ్మిదేళ్లలో సీఎం కేసీఆర్ ఆచరణలో అమలు చేశారని తెలిపారు. అప్పట్లో కేసీఆర్ 24 గంటల కరెంట్ ఇస్తా అంటే కాంగ్రెస్ నేత జానారెడ్డి చమత్కారం చేశారని గుర్తు చేశారు. పట్టు పట్టి కేసీఆర్ 24 గంటల కరెంట్ తీసుకొచ్చారన్నారు. యాసంగి వడ్లు కొనమని కేంద్రం అవహేళన చేస్తే, రైతుకు తిప్పలు కావొద్దని కేసీఆర్ ధాన్యం కొనుగోలు చేశారని చెప్పారు. బోర్ల కాడ మీటర్లు పెట్టడం లేదని తెలంగాణాకు రూ.30 వేల కోట్లను కేంద్రం ఆపిందన్నారు. రైతు బతుకులు ఆగం కావొద్దని తెలంగాణాకు రావాల్సిన రూ.30 వేల కోట్లను కేసీఆర్ వదులుకున్నారన్నారు. ఆనాడు రైతులకు అన్నీ కష్టాలు, బాధలు, తంటాలను చవిచూడాల్సి వచ్చిందన్నారు. సాగు, తాగు నీళ్ల కోసం ఆందోళనలు, ఎరువుల బస్తా దొరక్క, పంట చేతికొచ్చిన పరిస్థితి లేదని, రైతుబంధు, రైతుబీమా వంటి ఊసే ఎత్తిన పరిస్థితులు లేవన్నారు. కానీ ఇప్పుడు సీఎం కేసీఆర్ పాలనలో కరెంట్, సాగు, తాగు నీటి బాధలు లేవన్నారు. రైతు పండించిన ప్రతీ గింజను కొనుగోలు చేసి, వారంలోనే రైతు ఖాతాలో నేరుగా డబ్బులు వేస్తున్నట్లు వివరించారు. ఒకప్పుడు తెలంగాణలో పనులు లేక రైతులు వలస పోయారు. కానీ ఇప్పుడు భూమికి బరువయ్యేంత పంట పండుతుండటంతో రైతుల పొలాల్లోకి బీహార్, యూపీ వంటి పక్క రాష్ట్రాల నుంచి కూలీలు పనుల కోసం వస్తున్నట్లు చెప్పారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో రైతుకు, భూమికి విలువ పెరిగి తద్వారా రైతన్న ఆత్మ గౌరవం పెరిగిందని వివరించారు. ఇంత మంచి పనులు చేస్తున్న కేసీఆర్‌ను సాదుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. తల్లి, బిడ్డల ఆరోగ్యం దృష్ట్యా బలమైన ఆహారాన్ని అందించేందుకు ఈ నెల 16న న్యూట్రీషియన్ కిట్ అనే కొత్త కార్యక్రమం ప్రారంభం కాబోతున్నట్లు తెలిపారు. కార్యకర్తలు గ్రామాల్లోకి వెళ్లి సంక్షేమ కార్యక్రమాల గూర్చి ప్రజలకు వివరించి ప్రతిపక్షాల కుట్రను తిప్పికొట్టాలని, అంతిమంగా ధర్మమే గెలుస్తుందని సూచించారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో సిలిండర్‌ను, నిత్యావసర సరుకుల ధరలను పెంచిందన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం నిధులు ఇవ్వడం లేదని ఆరోపించారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ లావణ్య రెడ్డి, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ సుజాత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఉపసర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

'అందరికి అందుబాటులో ఉంటా'



నర్సాపూర్: సునీతారెడ్డికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



కౌడిపల్లి సీహెచ్‌సీలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

నర్సాపూర్: జీవితాంతం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉంటానని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చెప్పారు. బుధవారం ఆమె పుట్టిన రోజును పురస్కరించుకొని పట్టణంలోని ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన వేడుకల్లో భాగంగా ఎమ్మెల్యే మదన్‌రెడ్డితో కలిసి ఆమె కేక్ కట్ చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. తనపై ప్రజలు చూపిస్తున్న ఆదరణను తాను మరువలేనని, తన జీవితం ప్రజాసేవకే అంకితమని చెప్పారు. కాగా సునీతారెడ్డిని శాలువాతో మదన్‌రెడ్డి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గంలోని ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సునీతారెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు.

చలివేంద్రం ప్రారంభం

తన భర్త దివంగత వాకిటి లక్ష్మారెడ్డి మెమోరియల్ అండ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పట్టణంలోని చౌరస్తాలో బుధవారం సునీతారెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకొని చలివేంద్రం ఆమె ప్రారంభించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కౌడిపల్లిలోని సీహెచ్‌సీలో రోగులకు బీఆర్ఎస్ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్ ఆధ్వర్యంలో ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ కవిత, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం ఉపాధ్యక్షుడు ఎల్లం, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి తదితరులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు కిషోర్‌గౌడ్, లింగం, అమర్‌సింగ్, శంకర్‌నాయక్, శేఖులు, మానిక్యరెడ్డి, రాజిరెడ్డి, సంతోష్, రవి, రాజు, అంజాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రం కొల్చారంలో సునీతారెడ్డి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గౌరీ శంకర్‌గుప్తా, మెదక్ మార్కెటింగ్ కమిటీ వైస్ చైర్మన్ సావిత్రిరెడ్డి, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రామాయంపేటను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలి



దీక్ష చేస్తున్న అఖిలపక్షం నాయకులు

రామాయంపేట(మెదక్): రామాయంపేటను రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని అఖిలపక్షం నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దీక్షలు బుధవారానికి పదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలో విశ్వకర్మ మనుమయ సంఘం సభ్యులు హాజరయ్యారు. ప్రభుత్వం డివిజన్ ప్రకటించే వరకు తాము దీక్షలు విరమించమని అఖిలపక్షం నేతలు ప్రకటించారు. దీక్షలో విశ్వకర్మ సంఘం మండలాధ్యక్షుడు కొడపర్తి లక్ష్మణచారి, మనుమయ సంఘం అధ్యక్షుడు రాములుచారి, పట్టణ ప్రధాన కార్యదర్శి యాదగిరి, కోశాధికారి వెంకటేశంచారి, గౌరవాధ్యక్షుడు వెంకటేశంచారితో సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు పట్టాలు అందజేత



రైతుకు పట్టాదారు పాస్‌పుస్తకం అందిస్తున్న మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని టీ.మాందాపూర్ గ్రామంలో పార్ట్ బీలో చేర్చిన రైతులకు మంత్రి హరీశ్‌రావు పట్టాలను అందించారు. బుధవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీ.మాందాపూర్ గ్రామ శివారులోని 212 సర్వే నంబర్ భూముల్లో అటవిశాఖ, రెవెన్యూ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి గుర్తించిన 66 మంది రైతులకు మంత్రి పట్టదారు పాస్‌పుస్తకాలను అందించారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి, ఆర్‌డీఓ సాయిరామ్, తహసీల్దార్ మహేందర్‌గౌడ్, జెడ్పీటీసీ మాధవి, సర్పంచ్ భిక్షపతిగౌడ్, మాజీ సర్పంచ్ సిద్ధాగౌడ్ ఉన్నారు.

సన్మానం

చేగుంట(తూప్రాన్): తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బండ ప్రకాశ్‌ను చేగుంట రెడ్డి పల్లి కాలనీ వద్ద ముదిరాజ్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ శ్రీను, భిక్షపతి, సత్యరాయణ, ఆయా గ్రామాల ముదిరాజ్ నాయకులు పాల్గొన్నారు.

బండి సంజయ్‌ని విడుదల చేయాలి



నర్సాపూర్: సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు



పాపన్నపేటలో..



చేగుంటలో..

నర్సాపూర్: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌ని విడుదల చేయాలని మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్ డిమాండ్ చేశారు. పార్టీ నాయకులతో కలిసి బుధవారం స్థానిక చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బండి సంజయ్‌ని అక్రమంగా అరెస్టు చేశారని ఆరోపించారు. ప్రశ్నపత్రాలను కాపాడడంలో ప్రభుత్వ యంత్రాంగం విఫలం చెందుతుందని వరుసగా ప్రశ్నపత్రాలు లీకవుతున్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మల్లేశ్‌గౌడ్, రఘువీరారెడ్డి, సురేశ్, బాల్‌రెడ్డి, బుచ్చేష్‌యాదవ్, యాదగిరి, ఆంజనేయులుగౌడ్, ప్రేంకుమార్, రమేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ఇదిలాఉండగా దిష్టిబొమ్మ దహనం చేసిన అనంతరం కొంతమంది బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

కౌడిపల్లి(నర్సాపూర్): కౌడిపల్లిలో బీజేపీ నాయకులు జాతీయ రహదారిపై ధర్నా చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాజీపేట రాజేందర్, మండల ఇన్‌చార్జ్ రాజేందర్, మండలాధ్యక్షుడు రాకేష్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సురేశ్‌గౌడ్, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల, బీజేపీ మండల నాయకులు నరేందర్‌రెడ్డి, స్వామి, మధు, పోతరాజ పోచయ్య, మహేష్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): చేగుంట గాంధీ చౌరస్తా వద్ద సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేసిన కార్యక్రమంలో కర్నపాండు, బాల్‌చందర్, రఘువీర్, నాగభూషణం, మాజీ ఎంపీటీసీ హరిశంకర్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మనోహరాబాద్ మండల బీజేపీ అధ్యక్షుడు నరేందర్‌చారి, కాళ్ళకల్ గ్రామాధ్యక్షుడు కృష్ణలను పోలీసులు అరెస్ట్ చేశారు.

తూప్రాన్: పట్టణంలో సీఎం దిష్టిబొమ్మను దహనం చేసిన వారిలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు జానకిరాంగౌడ్, వినయ్, భాను, వంశీ, నరేష్, పాల్గొన్నారు. అంతకు ముందు మండలంలోని ముఖ్య నాయకులు తాటి విఠల్, నర్సోజీ, మహేష్‌గౌడ్ తదితరులను పోలీసులు ముందస్తు అరెస్ట్‌లు చేశారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు శ్రావణ్, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాజ్‌కుమార్, అనిల్, సాయిలు, విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.


పాపన్నపేట(మెదక్): పాపన్నపేటలో రాస్తారోకో నిర్వహించిన వారిలో మండలాధ్యక్షుడు సంతోష్, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ 'పదవికి రాజీనామా చేయాలి'

చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీ విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న మండలంలోని చందంపేట ఎంపీటీసీ శివకుమార్ కాంగ్రెస్ పార్టీకి కాకుండా ఎంపీటీసీ పదవికి కూడా రాజీనామా చేయాలని బుధవారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పోతరాజ్ రమణ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు అంజాగౌడ్, స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఉదయ్, పట్టణ అధ్యక్షుడు వెంకట్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

◆ ఎంపీటీసీని బుజ్జగించిన పీసీసీ సభ్యులు



చిన్నశంకరంపేట(మెదక్): కాంగ్రెస్ పార్టీకి రాజీనామా ప్రకటించిన మండలంలోని చందంపేట ఎంపీటీసీ శివకుమార్‌ను పీసీసీ సభ్యులు చౌదరి సుప్రభాతరావు, మ్యాడం బాలకృష్ణ బుజ్జగించారు. బుధవారం మండలంలోని చందంపేట గ్రామంలోని శివకుమార్ ఇంటికి చేరుకున్న పీసీసీ సభ్యులు శివకుమార్‌ను సముదాయించి పార్టీలో కొనసాగేలా ఒప్పించారు. ఇదే విషయంపై పీసీసీ నాయకత్వం దృష్టికి తీసుకుపోయి ఎంపీటీసీల గౌరవం కాపాడేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రమేశ్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, నార్సింగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గోవర్ధన్, గొండస్వామి, ఎంపీటీసీ ప్రసాద్‌గౌడ్, ఏయూ జేఏసీ నాయకుడు మోహన్‌నాయక్, ఎస్సీ సెల్ నాయకుడు రామ్‌చంద్రం ఉన్నారు.

◆ అయ్యప్ప ఆలయంలో ప్రత్యేక పూజలు

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలోని అయ్యప్ప దేవాలయంలో స్వామివారి జన్మదినోత్సవం సందర్భంగా బుధవారం ఆలయ అర్చకుడు రాజుపంతులు స్వామివారికి, అభిషేకం, అర్చనతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒక భక్తుడు దేవాలయ అభివృద్ధికి రూ.11,001 విరాళం సమర్పించాడు. కార్యక్రమంలో ఆలయ అర్చకుడు రాజుపంతులు, భక్తులు పాల్గొన్నారు.

జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు



నర్సాపూర్: బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి నివాళులర్పిస్తున్న సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి



రామాయంపేట(మెదక్): నార్సింగిలో ..



చిలప్‌చెడ్(నర్సాపూర్): అంతారంలో..



మెదక్ మున్సిపాలిటీ: క్యాంపు కార్యాలయంలో..



శివ్వంపేటలో..

నర్సాపూర్: బాబు జగ్జీవన్ రాం అందరికి ఆదర్శప్రాయుడని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి, నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. బుధవారం జగ్జీవన్‌రాం జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని పిల్లల పార్కులో ఉన్న ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ జగ్జీవన్‌రాంను ఆదర్శంగా తీసుకోవాలని ఆయన్ను కొనియాడారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

బీజేపీ, బీఎస్పీల ఆధ్వర్యంలో....

బీజేపీ, బీఎస్పీల పార్టీల నాయకులు బాబు జగ్జీవన్ రాం విగ్రహానికి నివాళులర్పించారు. మున్సిపల్ చైర్మన్ మురళీయాదవ్, బీఎస్పీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ శాంతకుమార్, ఆయా పార్టీల నాయకులు, పలు కుల సంఘాల నాయకులు ఆయన విగ్రహానికి నివాళులర్పించారు.

వెల్దుర్తి(తూప్రాన్): వెల్దుర్తితో పాటు మాసాయిపేట గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ స్వరూప, జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, ఎంపీఓ విఘ్నేశ్వర్, పీఏసీఎస్ చైర్మన్ అనంతరెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

చిన్నశంకరంపేట(మెదక్): చిన్నశంకరంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో అంబేడ్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి సాయిలు, ఎమ్మార్పీఎస్ నాయకులు మురళిమాదిగ, దప్పు నర్సింలు, ఎంఈఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): నార్సింగి మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబిత, ఎంపీడీఓ ఆనంతమేరి, ఎంపీటీసీ సత్యనారాయణ, మండల రైతుబంధు అధ్యక్షుడు లింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చేగుంట(తూప్రాన్): చేగుంట మండలంలోని గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులతో పాటు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): మండలంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, యువజన సంఘం నాయకులు, తహసీల్దార్ తులసిరాం, జెడ్పీటీసీ సౌందర్య, సర్పంచ్ భాగ్యలక్ష్మి, కాశీనాథ్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింలు, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో దళిత సంఘాల నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాబు, రమేశ్, పంజా మహేందర్, మారుతి, సుధాకర్, రవీందర్‌రెడ్డి, బాబు, బూమయ్య, ప్రశాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): బాబూ జగ్జీవన్‌రాం ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని రాష్ట్ర ఫారెస్ట్ డెవలప్‌మెంట్ చైర్మన్ వంటేరూ ప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని కాళ్ళకల్ గ్రామంలో అరుంధతీయ బంధుసేవ ఆధ్వర్యంలో జగ్జీవన్‌రాం విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. అనంతరం విగ్రహ దాత మేడ్చల్ రామస్వామిని ఆయన సన్మానించారు. కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు మహేశ్, సర్పంచ్ మల్లేశ్, ఇన్‌చార్జ్ ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు కాళీదాస్, శ్రీశైలం, రాంచందర్, ముస్తాఫా నాయకులు, అరుంధతీయ బంధుసేవ సమితి సభ్యులు, తదితరులున్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ హరికృష్ణ, ఎంపీడీఓ నవీన్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ నరేందర్‌రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ వేణుగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌లు చెన్నా నాయక్, ఫణిశశాంక్‌శర్మ తదితరులు ఉన్నారు.

మనోహరాబాద్(తూప్రాన్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ నవనీత, ఆయా గ్రామాల సర్పంచ్‌లు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): కొల్చారం వ్యాప్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ గణేశ్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది, శ్రీకాంత్, సన్నీ, కృష్ణ, మహేశ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దశంకరంపేట(మెదక్): మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లక్ష్మీరమేశ్, నాయకులు పాల్గొన్నారు ..

టేక్మాల్(మెదక్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీపీ స్వప్న, సర్పంచ్ సుప్రజా, కార్యదర్శి రాకేశ్‌కుమార్, నాయకులు పాల్గొన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీపీ రాజు నాయక్, జెడ్పీటీసీ కవిత, ప్రజాప్రతినిధులు, మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు ప్రవీన్‌కుమార్, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రామాగౌడ్, సర్పంచ్‌లు నరహరి, రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

మెదక్ మున్సిపాలిటీ: మున్సిపాలిటీలో నిర్వహించిన జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకల్లో బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గంగాధర్, పట్టణ అధ్యక్షుడు గంగాధర్, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ జగపతి, నాయకులు పాల్గొన్నారు.



చేగుంటలో..



వెల్దుర్తిలో ..



రామాయంపేట(మెదక్): నార్సింగిలో..

వైభవంగా గరుడోత్సవం



గరుడోత్సవంలో భక్తులు

శివ్వంపేట(నర్సాపూర్): మండల కేంద్రం శివ్వంపేటలో కోదండరామస్వామి గరుడోత్సవం బుధవారం సాయంత్రం వైభవంగా నిర్వహించారు. కోదండరామస్వామి ఉత్సవాల్లో భాగంగా వేద పండితుడు శాస్త్రుల వామనశర్మ ఆధ్వర్యంలో నిత్య ఆరాధన, మహా పూర్ణాహుతితో పాటు ప్రత్యేక పూజలు చేశారు. గరుడోత్సవం తిలకించేందుకు వివిధ ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఉప సర్పంచ్ పద్మ, గ్రామస్తులు పోచగౌడ్, గౌరీ శంకర్, కొండల్, లక్ష్మీనర్సయ్య, దేవేందర్‌గౌడ్, అశోక్, లక్ష్మీనారయణ, కృష్ణాగౌడ్ తదితరులు ఉన్నారు.